నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

గురువారం 14 డిసెంబర్ 2023
THURSDAY, DECEMBER 14, 2023 | HYDERABAD | పేజీలు : 8 PAGES



జూబ్లీహిల్స్ రోడ్ నెం 70లో ఆక్రమణలను తొలగించిన అధికారులు

## సర్కారు స్థలంపై కన్ను

- రెండు రోజుల్లో రూ.350 కోట్ల విలువైన స్థలాల ఆక్రమణకు యత్నం
- కబ్జాలను తొలగించిన రెవెన్యూ సిబ్బంది

3


జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, రాజకీయ నాయకులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ రొనాల్డ్ రాస్



# తప్పులు లేని ఓటరు జాబితా

## ఇదే లక్ష్యంగా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024

- జనవరి 1 నుంచి ఓటరు నమోదు, సవరణ
- ఈ నెల 20 నుంచి ఈఆర్‌వోల ప్రీ రివిజన్
- ఇంటి నెంబర్ల వారీగా అధికారుల తనిఖీలు
- ఒక కుటుంబం ఓట్లన్నీ ఒకే పోలింగ్ బూత్‌లో..
- ఒకే ఇంటిలో ఆరుగురి కంటే ఎక్కువ ఓట్లు ఉంటే రీ వెరిఫై
- పూర్తి స్థాయిలో నకిలీ ఓటర్ల ప్రక్షాళన
- ఫిబ్రవరి 8న తుది ఓటరు జాబితా ప్రచురణ
- జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్

4

*తప్పులు లేని ఓటరు జాబితా తయారే లక్ష్యంగా స్పెషల్ సమ్మరీ రివిజన్-2024ను నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు. జనవరి 1 నుంచి నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో తప్పుల సవరణలు చేసేందుకు భారత ఎన్నికల కమిషన్ వెసులుబాటు కల్పించిందని, ఇందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని ఆయన కోరారు. బుధవారం జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో స్పెషల్ సమ్మరీ రివిజన్-2024పై సమావేశం నిర్వహించారు. డిసెంబర్ 20 నుంచి జనవరి 1 వరకు ఈఆర్‌వోలు ఓటరు జాబితా, ఎపిక్ కార్డులో తప్పులు పరిశీలిస్తారని తెలిపారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లను ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేందుకు ఫారం-8 ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని, ఆరుగురు కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న కుటుంబాలను అధికారులు రీ వెరిఫై చేస్తారని తెలిపారు. తుది ఓటరు జాబితాను ఫిబ్రవరి 8న ప్రచురిస్తామని తెలిపారు.*

*- సిటీబ్యూరో, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ)*

## జీహెచ్ఎంసీలో ఎన్నికల కసరత్తు

- గ్రేటర్‌లోని మూడు డివిజన్లకు త్వరలో ఎన్నికలు
- ఎన్నికల సంఘానికి లేఖ రాయనున్న జీహెచ్ఎంసీ
- ఎమ్మెల్యేగా గెలుపొందిన ఇద్దరు ఎంఐఎం కార్పొరేటర్లు
- గుడిమల్కాపూర్ బీజేపీ కార్పొరేటర్ దేవర కరుణాకర్ మృతి
- శాస్త్రీపురం, మెహిదీపట్నం, గుడిమల్కాపూర్ డివిజన్లలో ఎన్నికలు

సిటీబ్యూరో, డిసెంబర్ 13 (నమస్తే తెలంగాణ) : గ్రేటర్‌లో మళ్లీ ఎన్నికల సందడి రానుంది. 150 డివిజన్లలోని గుడిమల్కాపూర్, శాస్త్రీపురం, మెహిదీపట్నం డివిజన్లకు మరి కొద్ది రోజుల్లో ఎన్నికలు రానున్నాయి. ఈ మేరకు ఎన్నికల నిర్వహణ అనుమతికిగానూ రాష్ట్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసేందుకు జీహెచ్ఎంసీ సెక్రటరీ, ఎన్నికల విభాగం కసరత్తు చేస్తున్నది. ఈ ఏడాది జనవరిలో గుడిమల్కాపూర్ డివిజన్ బీజేపీ కార్పొరేటర్ దేవర కరుణాకర్ మృతి చెందారు. దీంతో పాటు ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎంఐఎం పార్టీ తరపున ఇద్దరు కార్పొరేటర్లు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. శాస్త్రీపురం డివిజన్ కార్పొరేటర్ మహ్మద్ ముబీన్, మెహిదీపట్నం కార్పొరేటర్ మాజీద్ హుస్సేన్‌లు కార్పొరేటర్ నుంచి ఎమ్మెల్యేగా అసెంబ్లీలో అడుగు పెట్టారు. దీంతో ఖాళీ అయిన ఈ మూడు స్థానాల్లో ఎన్నికలు నిర్వహించేందుకుగానూ జీహెచ్ఎంసీ సన్నద్ధమవుతున్నది. ఎన్నికల సంఘం అనుమతి మేరకు ఈ డివిజన్లలో ఎన్నికలను నిర్వహించనున్నారు.


నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

# ట్రై కమిషనరేట్లకు కొత్త సీపీలు

## బాధ్యతలు చేపట్టిన ముగ్గురు పోలీస్ కమిషనర్లు

మహానగర ట్రై కమిషనరేట్లలో కొత్త సీపీలు బుధవారం బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లోని హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో పాత కమిషనర్ సందీప్ శాండిల్య నుంచి బాధ్యతలు తీసుకున్నారు. అలాగే సైబరాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో సీపీగా అవినాశ్ మహంతి, రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో సీపీగా సుధీర్ బాబు బాధ్యతలు చేపట్టారు.

2


సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి


రాచకొండ సీపీ సుధీర్‌బాబు

## గిరిజనుల భూ ఆక్రమణతో నాకు సంబంధం లేదు

- కేసు నమోదుపై న్యాయపోరాటం చేస్తా
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి



2